క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఖమ్మంఅర్బన్: నగరంలోని ఖానాపురం పారిశ్రామిక ప్రాంతంలోని సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల దృష్ట్యా సోమవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని బల్లేపల్లి విద్యుత్ సెక్షన్ ఏఈ భాస్కర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 3 వరకు పారిశ్రామిక ప్రాంతం, జయనగర్ కాలనీ, బల్లేపల్లి, బాలపేట, బాలపేటతండా, పాండురంగాపురం, అమరావతీనగర్, విద్యానగర్, కైకొండాయిగూడెం, గణేష్‌టౌన్‌షిప్, ప్రశాంతినగర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ ఉండదని వినియోగదారులు సహకరించాలని కోరారు.

నేడు ఓటర్ల జాబితా విడుదల

తిరుమలాయపాలెం: ఓటర్ల జాబితాను సోమవారం విడుదల చేయనున్నట్లు తహసీల్దార్ పి.రాంప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓటరు లిస్ట్ విడుదల తర్వాత అభ్యంతరాలు ఉంటే వచ్చే నెల 19 వరకు స్వీకరించనున్నట్లు తెలిపారు. ఈ నెల 26, 27, సెప్టెంబర్ 2, 3 తేదీల్లో ఓటర్ల నమోదుకి స్పెషల్ డ్రైవ్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సెప్టెంబర్ 28 నాటికి అభ్యంతరాలు ఉన్న వాటిని పరిష్కరించి అక్టోబర్ 4 నాటికి తుది ఓటర్ల జాబితా విడుదల చేస్తామని పేర్కొన్నారు. ప్రతీ పౌరుడు ఓటు హక్కు పొందాలని, ఓటర్ల జాబితాలో పేర్లు లేని వయోజనులు ఓటు హక్కుకి దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

స్కాలర్‌షిప్ వెంటనే విడుదల చేయాలి

ఖమ్మం మామిళ్లగూడెం: పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల రూ.5,135 కోట్ల స్కాలర్‌షిప్‌తో పాటు ఫీజు రియింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి మస్తాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం సీపీఐ ఎంఎల్, న్యూడెమొక్రసీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..సమస్యల పరిష్కారానికి ఈనెల 22న జరిగే ర్యాలీని జయప్రదం చేయాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు క్రాంతి, సాగర్, రామకృష్ణ, రవికుమార్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్లు స్వాధీనం

నేలకొండపల్లి: అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను స్థానిక పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రంలో ఆదివారం వాహన తనిఖీలు చేస్తుండగా ముదిగొండ మండలం పెద్దమండవ మున్నేరు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. అక్రమంగా ఇసుకను తరలిస్తే ఎంతటి వారినైనా సహించేది లేదని పోలీసులు హెచ్చరించారు.

ఆర్థికసాయం

ఖమ్మం మామిళ్లగూడెం: నగరంలోని 23 వ డివిజన్ ముస్తఫానగర్‌కు చెందిన ఆటో డ్రైవర్ షేక్ బాబా గుండెపోటుతో మృతిచెందగా బాధిత కుటుంబానికి పువ్వాడ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం ఆర్థిక సాయం అందజేశారు. మేయర్ పోనుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, చిరుమామిళ్ల రవి కిరణ్, కార్పొరేటర్ షేక్ మగ్బుల్, నాయకులు మండదపు మనోహర్, షేక్ షకీనా, ఇలియాజ్, సిద్దాసాహెబ్, సైదులు, కోటి, ముజహిద్, హాజీ తదితరులు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	రఘువరన్ బీటెక్, గదర్
వినోద	జైలర్
సాయిరాం	జైలర్, డీడీ రిటర్న్స్
ఆదిత్య	పిజ్జా
శ్రీనివాస	భోళాశంకర్
సుందర్	మిస్టర్ ప్రెగ్నెంట్, ప్రేమ్‌కుమార్

- ఖమ్మం గాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	46	బచ్చలికూర	5
వంకాయ	46		20
బెండకాయ	26	పాలకూర	4
పచ్చిమిర్చి	56		20
కాకర	30	చుక్కకూర	4
బీర	36		20
దొండ	30	తోటకూర	5
పొట్లకాయ	36		20
చిక్కుడు	36	గోంగూర	4
గోరుచిక్కుడు	36		20
క్యాబేజీ	28	మెంతికూర	4
క్యాలీఫ్లవర్	40		20
ఆలుగడ్డ	26	కొత్తిమీర	1
చామగడ్డ	44		30
క్యారెట్	46	పుదీన	1
క్యాప్సికం	56		20

-ఖమ్మం వ్యవసాయం

ఆన్‌లైన్‌లో గృహలక్ష్మి

కేఎంసీలో పూర్తయిన దరఖాస్తుల పరిశీలన

- 6,335 దరఖాస్తులను పరిశీలించిన బృందాలు
- పూర్తి వివరాల నమోదుకు ఏర్పాట్లు
- అన్నీ సక్రమంగా ఉంటేనే ఆన్‌లైన్‌లోకి..


మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తులు పరిశీలిస్తున్న కమిషనర్ ఆదర్శ్ సురభి

ఖమ్మంమయూరిసెంటర్: గృహలక్ష్మి పథకానికి వచ్చిన దరఖాస్తుల పరిశీలన ఘట్టం ముగిసింది. ఈ పథకం కింద 6,335 దరఖాస్తులు వచ్చాయి. ఆరు రోజులుగా నగరంలోని 60 డివిజన్ల పరిధిలో పథకానికి వచ్చిన దరఖాస్తులను అధికారులు, సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు. కేఎంసీ కమిషనర్ ఆదర్శ్ సురభి దరఖాస్తుల పరిశీలనకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయగా ఆ బృందాలు దరఖాస్తులు పొందుపరిచిన చిరునామాకు వెళ్లి పూర్తి వివరాలను సేకరించారు. ఆ వివరాలను నమోదు చేసుకున్న సిబ్బంది కేఎంసీ కార్యాలయంలో సంబంధిత అధికారులకు నివేదిక రూపంలో అందజేశారు. ఆ వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరిచేందుకు అధికారులు కసరత్తు ప్రారంభించారు.

6,335 దరఖాస్తులు..

గృహలక్ష్మి పథకానికి మూడు రోజుల వ్యవధిలోనే కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్ల పరిధిలో 6,335 లబ్ధిదారులు కేఎంసీ, ఖమ్మఅర్బన్ తహసీల్దార్, ఖమ్మం కలెక్టరేట్ కార్యాలయాల్లో దరఖాస్తులు అందజేశారు. అధికారులు ఈ దరఖాస్తులను ఈనెల 14 నుంచి ఆదివారం వరకు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టారు. ఆదివారం కేఎంసీ కమిషనర్ ఆదర్శ్ సురభి క్షేత్రస్థాయిలో పరిశీలన పూర్తయిన దరఖాస్తులను కార్యాలయంలో తనిఖీ చేశారు. డివిజన్ల వారీగా బిల్ కలెక్టర్లు పరిశీలించిన దరఖాస్తుల్లో అన్ని వివరాలను నమోదు చేశారా, సక్రమంగా పరిశీలించారా అనే అంశాలను డిప్యూటీ కమిషనర్, ఆర్‌వోలతో కలిసి తనిఖీ చేశారు.

నేటి నుంచి ఆన్‌లైన్‌లో..

గృహలక్ష్మి పథకానికి వచ్చిన దరఖాస్తులకు సంబంధించి క్షేత్రస్థాయిలో పరిశీలన పూర్తి చేయడంతో సంబంధిత వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. రెండు రోజుల్లో దరఖాస్తులన్నింటినీ ఆన్‌లైన్‌లో నమోదు చేసేందుకు సిబ్బందికి కమిషనర్ పలు సూచనలు చేశారు. ఆన్‌లైన్‌లో 20 అంశాలతో కూడిన వివరాలను నమోదు చేయాల్సి ఉండగా ప్రధానంగా 12 అంశాలను తప్పనిసరిగా నమోదు చేయాల్సి ఉంది. వాటిలో దరఖాస్తుదారుని పేరు, చిరునామాతో పాటు రేషన్, ఆధార్‌కార్డు, ఓటర్ ఐడీ, స్థల యాజమాన్య వివరాలు, డివిజన్, ఫోన్ నంబర్, వచ్చిన దరఖాస్తును స్కాన్ చేసి ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది. నమోదు చేసే సమయంలో అన్ని వివరాలను పొందుపరిస్తేనే సంబంధిత దరఖాస్తు గృహలక్ష్మి పథకానికి అర్హత సాధించనుంది. దరఖాస్తుదారుడు వీటికి సంబంధించిన వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయకపోతే ఆ దరఖాస్తు పథకానికి అనర్హతగా ఉండనుంది.

అభివృద్ధికి సహకరించాలి

కూసుమంచి: గ్రామాల్లో సమస్యలను పరిష్కరిస్తామని, ప్రజలు సంక్షేమం, అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి కోరారు. మండలంలోని కిష్టాపురం, జుజుల్‌రావుపేట గ్రామాల్లో రూ.20లక్షలతో నిర్మించనున్న సీసీ రహదారుల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో సీసీ రహదారుల నిర్మాణానికి నిధులు కేటాయించిన ప్రజల ఇబ్బందులు తీరుస్తామని, అవసరం ఉన్న చోట తన దృష్టికి తీసుకురావాలన్నారు. అనంతరం మండలంలోని నర్సింహులగూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన గంగమ్మ ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో పలువురు ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.


శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే ఉపేందర్‌రెడ్డి

ఆలయ నిర్మాణానికి రూ.1.50 లక్షలు విరాళం

నేలకొండపల్లి: మండల కేంద్రంలో నూతనంగా నిర్మించనున్న బంగారు మైసమ్మ తల్లి దేవాలయం నిర్మాణానికి రూ.1.50 లక్షలను విరాళాన్ని పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి అందించారు. నిర్మాణ కమిటీ ప్రతినిధులు ఎమ్మెల్యేను సన్మానించారు. నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహనీయుడు రాజీవ్ గాంధీ


కూసుమంచి: నివాళులర్పిస్తున్న పొంగులేటి


ఖమ్మంసహకారనగర్: డీసీసీ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న నాయకులు

కూసుమంచి: దేశ శ్రేయస్సుకోసం పాటు పడిన మహనీయుడు రాజీవ్ గాంధీ అని, ఆయన సేవలు మరువలేనివని తెలంగాణా కాంగ్రెస్ ప్రచార కమిటీ కో–చైర్మన్, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా కూసుమంచిలో రాజీవ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నూతనంగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ దిమ్మెను ప్రారంభించి జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మద్దినేని బేబీ స్వర్ణకుమారి, రామసహాయం మాధవీరెడ్డి, రాంరెడ్డి చరణ్‌రెడ్డి, మండలాధ్యక్షుడు మట్టె గురవయ్య, ఎండీ హఫీజుద్దీన్, బాణోత్ వినోద, ఎడవెల్లి రాంరెడ్డి, వెంకటరెడ్డి, వాసు, రమేష్‌రెడ్డి, కిరణ్, మధుసూదన్, సత్యనారాయణ, భీష్మాచారి, సత్యం తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మంసహకార్‌నగర్: కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మంమయూరిసెంటర్: తెలంగాణ కాంగ్రెస్ ప్రచార కమిటీ కో చైర్మన్ పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయంలో మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను ఆదివారం నిర్వహించారు. క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మండదపు తిరుమలరావు, చాగంటి రవీంద్ర రెడ్డి, షేక్ ఇమామ్, బోడా శ్రావణ్ కుమార్, మండదపు నాగేశ్వరరావు, రామకృష్ణా రెడ్డి, చింతమళ్ల గురుమూర్తి, దుర్గా, రామ్మూర్తి, శేఖర్, హరీష్, నరసింహారావు, ఆదిత్య, సుజాత, మురళి తదితరులు పాల్గొన్నారు.

చట్టవిరుద్ధంగా ప్రవర్తించడం సరికాదు


దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

ఖమ్మం మామిళ్లగూడెం: చట్టబద్ధంగా వ్యవహరించాల్సిన పోలీసులు చట్టవిరుద్ధంగా ప్రవర్తించి గిరిజన మహిళను చిత్రహింసలు గురిచేయటం సరికాదని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా పార్టీ జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయ ఉద్యమనేత మనోహర్‌రాజు అన్నారు. ఇటీవల ఎల్బీనగర్ పోలీస్‌స్టేషన్‌లో గిరిజన మహిళను చిత్రహింసలకు గురిచేయడాన్ని నిరసనగా ఆదివారం ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక గట్టయ్య సెంటర్‌లో ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... చట్ట విరుద్ధంగా వ్యవహరించిన పోలీసులపై ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, సమగ్ర విచారణ చేసి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆవుల వెంకటేశ్వర్లు, ఆశోక్, ఝాన్సీ, చందు, శ్రీను, లక్ష్మి, రమ, ప్రియాంక, విజయలక్ష్మి, జ్యోతి, రవీందర్ ,అజాద్, వెంకటేశ్, సునిల్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

టీయూడబ్ల్యూజేలోకి చేరికలు


సంఘంలోకి ఆహ్వానిస్తున్న నాయకులు

ఖమ్మం సహకారనగర్: జిల్లాలోని పలు జర్నలిస్టు సంఘాల నుంచి టీయూడబ్ల్యూజే(ఐజేయూ)లో భారీగా చేరికలు జరిగాయని యూనియన్ రాష్ట్ర కార్యదర్శి విరాహత్ అలీ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.రాంనారాయణ తెలిపారు. ఆదివారం హైదరాబాద్‌లోని యూనియన్ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల సాధనే లక్ష్యంగా యూనియన్ పని చేస్తుందన్నారు. చేరిన వారిలో ఎండీ.ఖదీర్, దువ్వా సాగర్, నాగేందర్ రెడ్డి, కొమ్మెర వెంకటేశ్వర్లు, పెండ్ర అంజయ్య, కొత్త యాకేష్, సంతోష్, రాంచంద్రమూర్తి, సంపత్ తదితరులున్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వనం వెంకటేశ్వర్లు, ఏనుగు వెంకటేశ్వరరావు, నాయకులు రవీంద్రశేషు, నర్వనేని వెంకట్రావు, ఆవుల శ్రీనివాస్, అయ్యప్ప పాల్గొన్నారు.

మణిపూర్ ఘటన దారుణం

ఖమ్మంఅర్బన్: మతాలు, కులాల పేరుతో ప్రజలను రెచ్చగొట్టి ఓటుకు నోటు అనే సరుకుగా పాలకులు మార్చుతున్నారని, మణిపూర్‌లో జరిగిన మారణహోమం దారుణమని హార్వెస్ట్ విద్యాసంస్థల అధినేత రవిమారుత్ అన్నారు. నగరంలోని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో బంజారా భవన్‌లో సంఘం జిల్లా అధ్యక్షుడు ధరావత్ రామ్మూర్తి నాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రవి మారుత్ మాట్లాడుతూ... నేడు ప్రజలను ఓటుకు నోటు అనే ఒక సరుకుగా మార్చారని, అధికారం కులం డబ్బు ఉన్నవాళ్లదే రాజ్యమని ధోరణి అవలంబిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బానోతు బస్కీ నాయక్, గిరిజన సంఘం నాయకులు భూక్యా వీరభద్రం, సేవాలాల్ సేన నాయకులు కిషన్ నాయక్, మహిళా వింగ్ అధ్యక్షురాలు బానోత్ తారాదేవి, శివాజీ నాయక్, బానోతు చంద్రం నాయక్ బానోతు మోతిలాల్ నాయక్, గుగులోతు కుమార్, నవీన్ రాథోడ్, గుగులోతు గణేష్ నాయక్, బానోతు పూల్ సింగ్ నాయక్, భుక్యా రవి నాయక్, బానోతు రామ్మూర్తి నాయక్, డీపీఎం రిటైర్డ్, శంకర్ నాయక్, బానోతు రాజేష్ నాయక్, ఓడ మోహన్ నాయక్ పాల్గొన్నారు.

అమరుల ఆశయ సాధనకు కృషి చేయాలి


మాట్లాడుతున్న శ్రీనివాసరావు

తిరుమలాయపాలెం: అమరుల ఆశయ సాధనకు పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని సీపీఎం జిల్లా నాయకులు ఎర్రా శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం మండలంలోని ఎదుళ్లచెరువు గ్రామంలో మాజీ సర్పంచ్ ఎడ్ల మల్సూర్ వర్ధంతి సభలో ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. సర్పంచ్‌గా గ్రామాభివృద్ధికి ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. వేగినాటి వెంకట్రావు అధ్యక్షతన జరిగిన సభలో పార్టీ మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, నర్సయ్య, మహేందర్, పద్మనాభుల సుధాకర్, వెంకటేష్, నిర్మల్‌రావు, ఎడ్ల ఉమేష్, ముత్తయ్య, కాంపాటి రామారావు, బాలస్వామి, ఏసురత్నం, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మిత్రుడి కుటుంబానికి చేయూత


ఆర్థికసాయం అందజేస్తున్న స్నేహితులు

రఘునాథపాలెం: మండలంలోని కామంచికల్‌కు చెందిన గురుమూర్తి ఇటీవల మృతి చెందగా తన మిత్రులు బాధిత కుటుంబానికి చేయూతనందించారు. గురుమూర్తి అనారోగ్యంతో మృతి చెందగా తనతో పాటు చదువుకున్న 1998–99 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం రూ.40 వేలు ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో నరిసింహరావు, రామారావు, సైదులు, సత్యం , కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్ట్ తగదు

ఖమ్మం రూరల్: గిరిజన మహిళ లక్ష్మిపై పోలీసుల దాడితో ఆ గిరిజన మహిళను పరామర్శించేందుకు ఆసుపత్రికి వెళ్లిన వైఎస్సార్‌టీపీ అధ్యక్షురాలు షర్మిలారెడ్డిని పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం సరికాదని ఆమె వ్యక్తిగత సహాయకులు నంద్యాల రవీందర్‌రెడ్డి ఖండించారు. ఆదివారం ఈ ఘటనపై విలేకరులతో మాట్లాడారు. నాయకుల మెప్పు కోసం మహిళ అని కూడా చూడకుండా రాజ్యాంగ హక్కులను కాలరాస్తూ అక్రమ అరెస్టు చేయడం అన్యాయమన్నారు.

వైభవంగా గాయత్రీ హోమం

ఖమ్మంఅర్బన్: నగరంలోని 10వ డివిజన్ చందమామ అపార్ట్‌మెంట్‌లో ఆదివారం అసోసియేషన్ ఆధ్వర్యంలో గాయత్రీ హోమం ఘనంగా నిర్వహించారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం వరకు దంపతులు గాయత్రీ హోంపూజలు నిర్వహించారు.

వైజ్ఞానిక స్పృహ అభివృద్ధికి మూలం



మాట్లాడుతున్న నున్నా నాగేశ్వరరావు

ఖమ్మంమయూరిసెంటర్: వైజ్ఞానిక స్పృహ ఉన్న సమాజమే వేగంగా అభివృద్ధి చెందుతుందని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. స్థానిక సుందరయ్య భవన్‌లో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బండారు రమేష్ అధ్యక్షతన జాతీయ వైజ్ఞానిక స్పృహ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మహారాష్ట్రకు చెందిన డాక్టర్ నరేంద్ర దభోల్కర్‌ను అంధ విశ్వాసాలకు, మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా జీవితాంతం కృషి చేశారన్నారు. మహారాష్ట్ర అంధ శ్రద్ధ నిర్మూలన సమితి(ఎంఏఏఎస్) సంస్థను స్థాపించి, దేశవ్యాప్తంగా శాస్త్రీయ దృక్పథాన్ని పెంచే ప్రయత్నం చేశారన్నారు. ఆయన మరణించిన రోజున జాతీయ వైజ్ఞానిక స్పృహ దినోత్సవంగా దేశవ్యాప్తంగా నిర్వహించుకుంటున్నామన్నారు. చంద్రయాన్ –3 ప్రయోగం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, భారతి, జిల్లా నాయకులు బండి రమేష్, శ్రీనివాసరావు, మెరుగు సత్యనారాయణ, ఎం.సుబ్బారావు, బషీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

'యాదవ యుద్ధభేరి'ని జయప్రదం చేయండి


మాట్లాడుతున్న వెంకటనర్సయ్య

ఖమ్మంఅర్బన్: ఈనెల 25న హైదరాబాద్‌లో శుభం ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన యాదవ యుద్ధభేరి సభకు జిల్లా నుంచి యాదవులు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని జిల్లా అఖిల భారత యాదవ సంఘం అధ్యక్షుడు చిలకల వెంకటనర్సయ్య అన్నారు. ఆదివారం ఖమ్మంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. యాదవులకు రాజకీయంగా రాజ్యాధికారమే లక్ష్యంగా, భవిష్యత్‌లో జరిగే ఎన్నికల్లో అత్యధికంగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీల తమవాట అందించే వారికి మద్దతు ఉంటుందన్నారు. ఈ సమావేశంలో నాయకులు లోడిగ వెంకన్న, దుబాకుల శ్రీను, కోటయ్య, బొల్లికొమరయ్య, సత్తి వెంకన్న, సతీష్, మోదు శ్రీను, తిరుపతిరావు, భూపతి, కోటేష్, బాబురావు, విజయలక్ష్మి, కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

కొలువు సాధించినందుకు సన్మానం


నవీన్‌ను సన్మానిస్తున్న మంద కృష్ణ

నేలకొండపల్లి: మండలంలోని గువ్వలగూడెంకు చెందిన మేదరమెట్ల నవీన్ ఇటీవల ఎస్సై ఫలితాల్లో ఫైర్ ఎస్సై కొలువు సాధించటంతో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ ఘనంగా సన్మానించారు. ఆదివారం హైద్రాబాద్‌లో మంద కృష్ణను మర్యాదపూర్వకంగా నవీన్ కలిశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొల్లికొండ వేణు, అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కరుణాకర్, త్రినేత్ర తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బోనాల పండుగ


ఖమ్మంమయూరిసెంటర్: బోనాలతో ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు

ఖమ్మంగాంధీచౌక్: శ్రావణ మాస బోనాల సంబురాలు ప్రారంభమయ్యాయి. ఆదివారం నుంచి అమ్మవార్లకు బోనాల చెల్లింపులు సాంప్రదాయ పద్ధతుల్లో ప్రారంభించారు. గ్రామ దేవతలు ముత్యాలమ్మ, మైసమ్మ, పెద్దమ్మ, డొక్కలమ్మ, అంకాలమ్మ, పోచమ్మ, ఎల్లమ్మ, పోలేరమ్మ, మారెమ్మ తదితర పేర్లు కలిగిన అమ్మవార్లకు నిండకుండలో వండిన అన్నంతో పాటు పాలు, పెరుగు, బెల్లంతో కూడిన బోనాన్ని అమ్మవార్లకు చెల్లించారు. డప్పు చప్పుళ్ల అమ్మవారి ఆలయాలకు చేరుకొని బోనాల్లో వండిన నైవేద్యాన్ని అమ్మవార్లకు చెల్లింపు కార్యక్రమాలను నిర్వహించారు. నగరంలోని ముస్తాఫానగర్, శ్రీనివాస్‌నగర్, బెస్తకాలనీ, ప్రకాష్ నగర్, మార్కెట్ సెంటర్, సుందరయ్య నగర్, బోనకల్ రోడ్డు తదితర ప్రాంతాలకు చెందిన ప్రజలు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. నగరంలోని త్రీటౌన్ గాంధీచౌక్ సమీపంలోని మహిళా డిగ్రీ కళాశాల వెనుక భాగంలో ఉన్న రజక వీధిలో బోనాల వేడుకలను జరుపుకున్నారు. 36వ డివిజన్ కార్పొరేటర్ పసుమర్తి రమ్మోహన్‌రావు, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ కొత్త వెంకటేశ్వరరావులు వేడుకలను ప్రారంభించారు.


ఖమ్మంగాంధీచౌక్: రజకవీధిలో..

ఖమ్మంమయూరిసెంటర్: రజకసంఘం ఆధ్వర్యంలో నగరంలోని 46వ డివిజన్‌లో ఆదివారం శ్రావణమాసం పురస్కరించుకొని ముత్యాలమ్మ బోనాల పండుగ నిర్వహించారు. కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ అమ్మవారికి బోనమెత్తి, మొక్కులు చెల్లించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొల్లేపల్లి విజయ్, బాల్దె నాగేశ్వరరావు, గోనెల రవిశంకర్ , గోనెల సునీత, బుచ్చిబాబు, కన్నం రమేష్, దేవర వెంకన్న, కాటం యాదయ్య, శనిగరం ఉప్పలయ్య, గోధుమల శ్రీనివాసరావు, గొరిగె నాగులు తదితరులు పాల్గొన్నారు.

ఊరంతా వనభోజనాలకు..


వనభోజన కార్యక్రమంలో తండావాసులు

నేలకొండపల్లి: మండలంలోని శంకరగిరితండా గ్రామంలో ఆదివారం వనభోజనాల కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ఒక్కరూ ఉండకుండా అంతా పొలాల్లోకి వెళ్లి కుల దైవానికి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు అక్కడే వంట వార్పులతో, ఆటా, పాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జర్పుల దుర్గాబాయి, మాజీ సర్పంచ్‌లు డి.దీప్లానాయక్, బీ.బాబు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.